Registered No. HSE/49. [Price : Rs.**2-00** Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 19] AMARAVATI, THURSDAY, 23rd MARCH, 2023.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 23rd March, 2023.

## L. A. Bill No. 19 of 2023

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH PUBLIC SERVICES DELIVERY GUARANTEE ACT, 2017.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-fourth Year of the Republic of India as follows: -

1. (1) This Act may be called the Andhra Pradesh Public Services Delivery Guarantee (Amendment) Act, 2023. *Short Title and Commencement.*

(2) It extends to the whole of the State of Andhra Pradesh.

(3) It shall be deemed to have come into force with effect on and from the 31st October, 2022.

2. In the Andhra Pradesh Public Services Delivery Guarantee Act, 2017 (hereinafter referred to as the Principal Act) in section 2,- *Amendment of section 2.* *Act No.6 of 2018.*

(i) for clause (c), the following shall be substituted, namely,-

"Local Authority" includes any authority, Municipal Corporation, Municipal Council, Nagar Panchayat, Industrial Township, Zilla Praja Parishad, Mandal Praja Parishad, Gram Panchayat and other local

self-Governments constituted by law and Development Authorities or other statutory or non-statutory bodies by whatever name called for the time being invested by law to render essential service of public utility in the State or to control, manage or regulate such services within a specified local area.".

(ii) for clause (e), the following clause shall be substituted, namely,-

"person" shall include an individual or body of individuals, any company, association, whether incorporate or not.".

Amendment of section 13.

3. In section 13 of the principal Act,-

(i) for sub-section (1), the following shall be substituted, namely, -

"(1) The Government shall, by notification, appoint committee at State and District Level, with at least one officer not below the rank of Group B officer of the Government or its equivalent rank as it's member to monitor the delivery of public services to the applicants/persons within the stipulated time.".

(ii) sub-section (2) shall be omitted.

Repeal and Savings.

Ordinance No12 of 2022.

4. (1) The Andhra Pradesh Public Services Delivery Guarantee (Amendment) Ordinance, 2022, is hereby repealed.

Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The State Government enacted the Andhra Pradesh Public Services Delivery Guarantee Act, 2017 (Act No.6 of 2018) in line with the reforms recommended under Ease of Doing Business (EoDB) Programme. The Act will ensure delivery of business specific services in a time bound manner so as to enabling the investors in effective decision making;

More than 100 business specific services over 20 plus departments were notified under the said Act and rules made there under over the years as per EoDB mandate under Business Reform Action Plan (BRAP) 2017-18, BRAP 2019, District-BRAP 2020 and BRAP 2020;

The current Business Reforms Action Plan (BRAP) 2022 as received from DPIIT, Ministry of Commerce, GoI, vide Email dated 25-05-2022, contains 352 reforms in total across 30 reform areas. The reform framework is divided into two parts - Action Plan A comprises of 261 reforms relating to Business while Action Plan B comprises of 91 reforms relating to Citizens. The 91 reforms pertaining to Citizens are being delivered online through a Single Window Portal developed and managed by Andhra Pradesh Gram Volunteers/ Ward Volunteers and Village Secretariats/ Ward Secretariats Department [GSWSD] and they recommended that to mandate clear timelines through a public service delivery legislation or equivalent, for 12- citizen-centric services under Ease of Living in addition to 6 business-specific services under Ease of Doing Business with a submission deadline of 31st October 2022;

The Director of Industries has requested the Government to amend the provisions of the Andhra Pradesh Public Service Delivery Guarantee Act, 2017 suitably to administer the services pertaining to citizens as recommended under Ease of Living.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Public Services Delivery Guarantee Act, 2017 (Act No 6 of 2018) suitably.As the Legislature of the State is not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Public Services Delivery Guarantee (Amendment) ordinance, 2022 (Andhra Pradesh Ordinance No. 12 of 2022) was promulgated by His Excellency the Governor on the 31st October, 2022 which has been published in the Andhra Pradesh Gazette on 31st October, 2022.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**GUDIVADA AMARANATH,**
MINISTER FOR INDUSTRIES & COMMERCE,
INFRASTRUCTURE AND INVESTMENT &
INFORMATION TECHNOLOGY

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Public Services Delivery Guarantee (Amendment) Bill, 2023, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**GUDIVADA AMARANATH,**
MINISTER FOR INDUSTRIES & COMMERCE,
INFRASTRUCTURE AND INVESTMENT &
INFORMATION TECHNOLOGY

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, మార్చి నెల, 23వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 19వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ పబ్లికు సేవలను సమకూర్చు హామీ కొరకైన చట్టము, 2017ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సేవలను సమకూర్చు హామీ కొరకైన (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును.

(2) ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికి విస్తరించును.

(3) ఇది, 31 అక్టోబరు, 2022వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2వ పరిచ్ఛేదమునకు సవరణ.
2018లోని 6వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సేవలను సమకూర్చు హామీ కొరకైన చట్టము, 2017 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదములో,-

(i) ఖండము (సి)కి బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

" "స్థానిక ప్రాధికార సంస్థ"లో రాష్ట్రములోని ప్రజోపయోగ అత్యవసర సేవలను అందించుటకు లేదా ఒక నిర్దిష్టస్థానిక ప్రదేశములో అట్టి సేవలను నియంత్రించుటకు, నిర్వహించుటకు లేదా క్రమబద్ధము చేయుటకై శాసనము ద్వారా అధికారమీయబడిన ఏదేని ప్రాధికార సంస్థ, పురపాలక కార్పొరేషను, పురపాలక కౌన్సిలు, నగర పంచాయతీ, పారిశ్రామిక టౌనుషిప్పు, జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్, గ్రామ పంచాయతీ మరియు శాసనము ద్వారా ఏర్పాటు చేయబడిన ఇతర స్థానిక స్వపరిపాలనలు మరియు అభివృద్ధి ప్రాధికార సంస్థలు లేదా ఇతర చట్టబద్ధమైన లేదా చట్టబద్ధంకాని సంస్థలు, ప్రస్తుతానికి అవి ఏ పేరుతో పిలువబడినప్పటికీ, చేరియుండును.".

(ii) ఖండము (ఇ)కు బదులుగా ఈ క్రింది ఖండమును ఉంచవలెను, అదేదనగా,-

" "వ్యక్తి"లో వైయక్తిక వ్యక్తి లేదా వైయక్తిక వ్యక్తుల సంస్థ, ఏదేని కంపెనీ, అసోసియేషను, నిగమితమొనర్చబడిననూ లేదా లేకున్ననూ చేరియుండును.".

13వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టములోని 13వ పరిచ్ఛేదములో,-

(i) ఉప-పరిచ్ఛేదము (1)కి బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(1) ప్రభుత్వము, అధిసూచన ద్వారా నిర్దిష్ట సమయములోగా దరఖాస్తుదారులకు/ వ్యక్తులకు పబ్లిక్ సేవలను సమకూర్చుటను పర్యవేక్షించుటకు దాని సభ్యునిగా ప్రభుత్వ గ్రూపు-బి అధికారి హోదాకు తక్కువ కాని లేదా దానికి సమానమైన హోదాగల అధికారితో కనీసముగా రాష్ట్ర లేక జిల్లా స్థాయిలో కమిటీని నియమించవలెను.".

(ii) ఉప-పరిచ్ఛేదము (2)ను వదిలివేయవలెను.

రద్దు మరియు మినహాయింపులు.
2022లోని 12వ అధ్యాదేశము.

4. (1) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సేవలను సమకూర్చు హామీ కొరకైన (సవరణ) అధ్యాదేశము, 2022 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టం క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

రాష్ట్ర ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ పబ్లికు సేవలను సమకూర్చు హామీ కొరకైన చట్టము, 2017 (2018లోని 6వ చట్టము)ను సులభతర వాణిజ్య (ఇఓడిబి) కార్యక్రమం క్రింద సిఫారసు చేయబడిన సంస్కరణల కనుగుణంగా చేసినందున సదరు చట్టము, ప్రభావవంతమైన నిర్ణయమును తీసుకొనుటలో మదుపరులకు వీలు కల్పించడానికిగాను కాలపరిమితిలోగా వ్యాపార నిర్దిష్ట సేవలను సమకూర్చేటట్లు చూస్తున్నది.

వ్యాపార సంస్కరణ కార్యాచరణ ప్రణాళిక (బిఆర్ఏపి) 2017-18, బిఆర్ఏపి 2019, డిస్ట్రిక్ట్-బిఆర్ఏపి 2020 మరియు బిఆర్ఏపి 2020 క్రింద ఇఓడిబి ఆదేశికత ప్రకారం సంవత్సరాల తరబడి సదరు చట్టము మరియు దాని క్రింద చేసిన నియమముల క్రింద 20కి పైబడిన శాఖలలో 100కు మించి వ్యాపార నిర్దిష్ట సేవలను అధిసూచించడమైనది.

25-05-2022వ తేదీగల ఇ-మెయిల్ ద్వారా భారత ప్రభుత్వ వాణిజ్య మంత్రిత్వశాఖ, డిపిఐఐటి నుండి అందిన ప్రస్తుత వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక (బిఆర్ఏపి) 2022 మొత్తం 30 సంస్కరణ అంశాలలో 352 సంస్కరణలను కలిగియున్నందున సంస్కరణ ప్రక్రియను రెండు భాగములుగా విభజించుట జరిగింది. కార్యాచరణ ప్రణాళిక-ఎ వ్యాపారమునకు సంబంధించిన 261 సంస్కరణలను కలిగియున్నది. కాగా, కార్యాచరణ ప్రణాళిక-బి పౌరులకు సంబంధించిన 91 సంస్కరణలను కలిగియున్నది. పౌరులకు సంబంధించిన 91 సంస్కరణలు, ఆంధ్రప్రదేశ్ గ్రామ వాలంటీర్లు/వార్డు వాలంటీర్లు మరియు గ్రామ సచివాలయములు/వార్డు సచివాలయముల శాఖ (జిఎస్‌డబ్ల్యుఎస్‌డి)చే అభివృద్ధి చేయబడి మరియు నిర్వహించబడినట్టి ఒక ఏక గవాక్ష పోర్టల్ ద్వారా ఆన్‌లైను ద్వారా సమకూర్చబడుతూ ఉన్నవి మరియు 31, అక్టోబరు 2022న సమర్పించుటకు చివరి గడువుతో సులభతర వాణిజ్య యోగ్యత క్రింద 6 వాణిజ్య నిర్దిష్ట సేవలకు అదనముగా సులభతర నివాస యోగ్యత క్రింద 12 పౌర కేంద్రీకృత సేవల కొరకు పబ్లికు సేవను సమకూర్చు శాసనము లేదా దానికి సమానమైన దాని ద్వారా స్పష్టమైన సమయపాలనలను ఆదేశించమని వారు సిఫారసు చేసినారు.

పరిశ్రమలశాఖ డైరెక్టరు, సులభతర నివాస యోగ్యత క్రింద సిఫారసు చేసినట్లుగా పౌరులకు సంబంధించిన సేవలను అందించుటకై ఆంధ్రప్రదేశ్ పబ్లికు సేవలను సమకూర్చు హామీ కొరకైన చట్టము, 2017లోని నిబంధనలను తగిన విధముగా సవరించవలసినదని ప్రభుత్వమును కోరినారు.

తదనుసారముగా, ఆంధ్రప్రదేశ్ పబ్లికు సేవలను సమకూర్చు హామీ కొరకైన చట్టము, 2017 (2018లోని 6వ చట్టము)ను తగిన విధముగా సవరించవలెనని నిర్ణయించడమైనది.

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి సమావేశములో లేనందున మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలు చేయవలెనని నిర్ణయించినందున 31, అక్టోబరు 2022వ తేదీన మాన్యశ్రీ గవర్నరు జారీచేసిన ఆంధ్రప్రదేశ్ పబ్లికు సేవలను సమకూర్చు హామీ కొరకైన (సవరణ) అధ్యాదేశము, 2022 (2022 లోని 12వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను ఆంధ్రప్రదేశ్ గెజెటునందు 31, అక్టోబరు 2022వ తేదీన ప్రచురించబడినది.

పై నిర్ణయమును అమలుపరచుటకు సదరు అధ్యాదేశము స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టుటకు ఉద్దేశించినది.

**మేరుగు నాగార్జున,**
సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.

ఆంధ్రప్రదేశ్ పబ్లికు సేవలను సమకూర్చు హామీ కొరకైన (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

గుడివాడ అమర్నాథ్,
పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు,
పెట్టుబడులు మరియు వాణిజ్యం,
సమాచార, సాంకేతిక శాఖ మంత్రి.

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.